రాగం: భూపాళం

తాళం: మిశ్రచాపు

ఇప్పుడిటు కలగంటి నెల్లలోకములకు
నప్పడగు తిరువేంకటాద్రీశు గంటి

1. అతిశయంబైన శేషాద్రిశిఖరము గంటి
ప్రతిలేని గోపురప్రభలు గంటి
శతకోటి సూర్యతేజములు వెలుగగ గంటి
చతురాస్యు బొడగంటి చయ్యన మేలుకంటి

2. అరుదైన శంఖచక్రాదు లిరుగడ గంటి
సరిలేని అభయహస్తము గంటి
తిరువేంకటాచలాధిపుని జూడగ గంటి
హరి గంటి గురు గంటి నంతట మేలుకంటి